TS 24 0026809

# నేటి ప్రభాతదర్శిని

మా వార్త రేపటి వెలుగుకు నిదర్శనం ఎడిటర్ : కనుకుల అనంతరెడ్డి జాతీయ తెలుగు దినపత్రిక

www.netiprabhatadarshini.in 94932 72754

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 48 బుధవారం, ఫిబ్రవరి 25, 2026 , పేజీలు - 4 వెల: 1/-




## రైతు భరోసా అమలు పై మారిన నిర్ణయం, కొత్త లెక్కలు



హైదరాబాద్: రైతు భరోసా నిధులు విడుదల ఎప్పుడు. కొంత కాలంగా రైతులు ప్రభుత్వం నుంచి ఈ నిర్ణయం కోసం వేచి చూస్తున్నారు. తాజ గా జరిగిన మంత్రివర్గ భేటీలో ఈ మేరకు నిర్ణయం ఉంటు ందని అంచనా వేసారు. అయితే... కేబినెట్ భేటీలో మాత్రం ఎలాంటి నిర్ణయం జరగలేదు. దీంతో.. అసలు ఈ నిధులు ఎప్పుడు విడుదల చేస్తారనే సందేహం మొదలైంది. కాగా.. ఈ నిధుల విడుదల మాత్రం ప్రభుత్వంలోని ముఖ్యులు మాత్రం స్పష్టత ఇస్తున్నారు. దీంతో.. రైతులు ఈ నిధుల జమ ప్రకటన పైన ఆసక్తిగా నిరీక్షిస్తున్నారు.రైతులు నిరీక్షిస్తున్న రైతు భరోసా నిధుల విడుదల మరింత ఆలస్యం కనిపిస్తోంది. తాజాగా జరిగిన మంత్రివర్గ భేటీలో ఎలాంటి నిర్ణయం లేకపోవటంతో.. ప్రభుత్వం నిధుల విడుదల పైన ఆలోచన మారిందనే చర్చ జరుగుతోంది. అయితే... అధికారుల సమాచారం మేరకు రైతు భరోసా నిధుల విడుదల ప్రక్రియ రెగ్యులర్ ప్రాసెస్ కావటంతో.. కొత్తగా కేబినెట్ లో చర్చ అవసరం ఉండదని చెబుతున్నారు. ఇప్పటికే నిధుల సమీకరణ పూర్తి కావటంతో... ఈ నెలాఖరులో నిధులు విడుదల చేసే అవకాశం ఉందని చెబుతున్నారు. వాస్తవంగా సంక్రాంతి సమయంలోనే నిధులు విడుదల చేస్తారని రైతులు వేచి చూసారు. కాగా, తాజాగా మున్సిపల్ ఎన్నికల ప్రక్రి య పూర్తి కావటంతో.. కోడ్ ఎత్తివేసిన వెంటనే రైతుల ఖాతా ల్లో.. ఈ నెల 17వ తేదీ నిధులు జమ చేస్తారని వార్తలు వచ్చా యి. అయితే, ఇప్పటి వరకు ప్రభుత్వం అధికారికంగా భరోసా నిధుల జమ పైన ఎలాంటి ప్రకటన చేయలేదు. అధికారులు మాత్రం ఈ నెలాఖరులోకా నిధుల విడుదలకు అవకాశం ఉందని చెబుతున్నారు.ఈ నెల చివరి వారంలో రైతులకు పెట్టుబడిసాయం అందించేందుకు చెబుతున్నారు.


### రేవంత్ రెడ్డీ గుర్తుపెట్టుకో.. నువ్వు చిప్పకూడు తినే

## సమయం కచ్చితంగా వస్తది : కేటీఆర్



ఆదిలాబాద్ : ఆదిలాబాద్ జిల్లా జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ బాల్క సుమన్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. జైలులో పెడితే మా నాయకులు భయపడుతారని కాంగ్రెస్ నేత లు అనుకుంటున్నారని, ఇలాంటి ఉడుత ఊపులకు తాము భయపడబోమని కేటీ ఆర్ చెప్పారు. బాల్క సుమన్ ఇవాళ కొత్తగా జైలుకుపోలేదని, తెలంగాణ ఉద్యమ సమయంలో ఆరు నెలలు జైల్లో ఉన్నాడని తెలిపారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం మున్సిపాలిటీల్లో అక్రమంగా అధికారాన్ని హస్తగతం చేసుకుందని కేటీఆర్ ఆరోపించారు. ఆదేమని ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించిందని విమర్శించారు. క్యాతన్‌పల్లిలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలో జరిగిన అక్రమాన్ని ప్రశ్నించినందుకు బాల్క సుమన్‌ను జైల్లో పెట్టారని మండిపడ్డారు. 'రేవంత్ రెడ్డీ గుర్తుపెట్టుకో.. నువ్వు మళ్లీ చిప్పకూడు తినే సమయం కచ్చితంగా వస్తుంది' అని ముఖ్యమంత్రిని హెచ్చరించారు.కేటీఆర్ ఇంకా మాట్లాడుతూ.. 'కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మున్సి పల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాయి, బీఆర్ఎస్ అభ్య ర్థులను భయభ్రాంతులకు గురిచేశారు. కొన్ని మున్సిపాలిటీల్లో ప్రజాతీర్పును వ్యవహరించారు.

## ఎంతకాలం ఉంటానో తెలియదు అంటూనే ట్రంప్ వ్యంగ్యం



అమెరికా :అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ షాకింగ్ వ్యాఖ్యలు చేశారు. తాను ఎంతకాలం ఉంటానో తనకే తెలియదు అంటూ ఆయన వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఫ్లోరిడాలోని ఆయన నివాసం దగ్గర ఓ సాయుధుడులోనికి చొరబడడంతో భద్రతా బలగాలు అతడిని కాల్చి చంపారు. ఈ నేపథ్యంలో తాజాగా ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

ఫ్లోరిడాలోని ట్రంప్ ఎస్టేట్ లో చొరబడిన సాయుధుడుగత శనివారం అర్ధరాత్రి ఫ్లోరిడాలోని ఆయన నివాసంలోకి ఒక దుండగుడు చొరబడడం దేశవ్యాప్తంగా కలకలం సృష్టించింది. అప్రమత్తమైన భద్రతా దళాలు అతడిని కాల్చి చంపారు. ఈ ఘటన సమయంలో ట్రంప్ దంపతులు వైట్ హౌస్ లోనే ఉన్నట్టు తెలుస్తోంది. ఫ్లోరిడా పామ్ బీచ్ లో ఉన్న మార్ ఏ లాగో ఎస్టేట్ కు ట్రంప్ దంపతులు వీకెండ్ లో వెళుతూ ఉంటారు.షాట్ గన్ ఎక్కు పెట్టిన దుండగుడు.. కాల్చి చంపిన భద్రతా దళాలుఈ ఎస్టేట్ నార్త్ గేట్ నుంచి లోనికి ప్రవేశించిన ఓ దుండగుడు లోనికి వెళ్లే ప్రయత్నం చేయగా సెక్యూరిటీ గుర్తించి అతడిని పట్టుకున్నారు. అతడి చేతిలో ఒక ఆయుధంతో పాటు ఇంధనం క్యాన్ కూడా ఉన్నట్టు భద్రత దళాలు గుర్తించారు.

## ఆ హాస్పిటల్ పై సీఎం రేవంత్ రెడ్డికి మాజీమంత్రి హరీష్ రావు అల్టిమేటం

హైదరాబాద్:మాజీ సీఎం కేసీఆర్ ఆలోచన హెల్త్ సిటీ అయితే, ప్రస్తుత ప్రభు త్వం ఫ్యూచర్ సిటీ గురించి మాట్లాడుతోందని, ప్రజల ఆరోగ్య రక్షణ కల్పించే ఆస్పత్రి పనులు అతీగతీ లేదు కానీ, ఫ్యూచర్ సిటీ కడతారా అంటూ మాజీ మంత్రి హరీష్ రావు టార్గెట్ చేశారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులను మాజీ మంత్రి నేడు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.తమ ప్రభుత్వం అధి కారం లో ఉంటే ఆస్పత్రి ప్రారంభం అయ్యేది: హరీష్ రావ ు హాస్పి టల్ నిర్మాణంలో ఆలస్యం ఎందుకని ప్రశ్నిస్తూ, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఇప్పటికి ఆస్పత్రిని ప్రారం భించే వాళ్లమని పేర్కొన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ఆలోచన హెల్త్ సిటీ అయితే, ప్రస్తుత ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ గురించి మాట్లా డుతో ందని విమర్శించారు. 24 అంతస్తుల భవనాన్ని కేసీఆర్ నిర్మిం చారని, ఫినిషింగ్ వర్క్ కూడా రేవంత్ సర్కార్ ఇప్పటివరకు



చెయ్యలేకపోయిందని అన్నారు.పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలి.. లేదంటే ధర్నా చేస్తాంఅవసరమైన నిధులు గత ప్రభుత్వమే సమకూర్చిందని తెలిపారు. జూన్ 2న హాస్పిటల్ ప్రారంభిస్తామని ప్రభుత్వం చెబుతోందన్నారు. కేవలం ఓపీ సేవలతో ప్రారంభించడం సరిపోదని అన్నారు. ఇది బస్తీ దవా ఖాన కాదని, కనీస అవగాహన లేకుండా మంత్రులు మాట్లా డుతున్నారని విమర్శించారు. హాస్పిటల్‌ను పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురాకపోతే ఇక్కడే ధర్నాకు దిగు తామని మంత్రి హరీష్ రావు హెచ్చరించారు.ఎంజీఎం ఆస్ప త్రిలో అన్నీ సమస్యలేఎంజీఎం హాస్పిటల్‌ను రాష్ట్ర మంత్రులు సందర్శించలేదని, గుండె శస్త్రచికిత్సల సౌకర్యం లేక సామాన్య ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్సి జన్ యంత్రాలు పనిచేయకపోవడం, మందుల కొరత, వైద్యుల కొరత వంటి సమస్యలు ఇబ్బంది పెడుతున్నాయని ఆయన అన్నా రు.ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు తక్షణమే వేతనాలు చెల్లిం చాలని, ఉద్యోగులకు పీఆర్సీ, బకాయిలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.దేవాదుల ప్రాజెక్టును సందర్శించిన ముఖ్య మంత్రి మోటార్లన్నీ విడుదల చేయాలని ఆదేశాలు పోరాటం అన్నారు.

## జీహెచ్ఎంసీ ఎన్నికల్లో వాస్తవాలన్నీ ప్రజల ముందుంచుతాం : బండి సంజయ్

హైదరాబాద్: భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆశీస్సులతోనే కరీంనగర్‌లో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నామని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. పాతబస్తీలోని భాగ్యలక్ష్మీ ఆలయం వద్ద మొక్కులు తీర్చుకునేందుకే కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని కార్పొరేటర్లు, కౌన్సిలర్లతో కలిసి ఆలయానికి వచ్చినట్లు తెలి పారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. భాగ్యలక్ష్మీ ఆలయం ఎంతో పవర్‌ఫుల్ అని, భవిష్యత్తులో బీజేపీ అధి కారంలోకి వస్తే పంజాబ్‌లోని స్వర్ణ దేవాలయం తరహాలో ఈ ఆలయాన్నీ గోల్డెన్ టెంపుల్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. పాతబస్తీ హిందువులకు భాగ్యలక్ష్మీ అమ్మవారు రక్షణగా నిలుస్తున్నారని



పేర్కొన్నారు.గతంలో ప్రజా సంగ్రామ యాత్రను భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆశీస్సులతో ప్రారంభించామని, కేసీఆర్ ప్రభుత్వ అడ్డంకులను ఎదుర్కొని 1640 కిలోమీటర్ల పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేశామని బండి సంజయ్ తెలిపారు. హైదరాబాద్‌లో హిందూ సమాజానికి ఏ ఆపద వచ్చినా అడ్డుక ునేందుకు బీజేపీ సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర విమర్శలు చేసిన బండి సంజయ్.. ఆలయాలపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయం, బంజ ారాహిల్స్ పెద్దమ్మ ఆలయం, శంషాబాద్ ఆలయాలపై దాడులు జరిగాయన్నారు.బాన్సువాడలో హిందువులపై రాళ్లదాడి జరిగినా బాధ్యులపై చర్యలు తీసుకోవడం లేదని, అమాయకులను అరెస్ట్ చేయడం సరికాదని కేంద్ర మంత్రి మండిపడ్డారు. పోలీసులు అక్రమ అరెస్టులను ఆపాలని హెచ్చరించారు. అవసరమైతే తానే బాన్సువాడకు వెళ్లి హిందువులకు రక్షణగా నిలుస్తానన్నారు.

## దేశాన్ని అమ్మేశారు.. మళ్లీ రాహుల్ నోట అదే మాట



భోపాల్: భారత్-అమెరికా వాణిజ్య ఒప్ప ందంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై విమర్శల దాడి చేశారు. మోదీ రాజీపడ్డారని, అమెరికా ఒత్తిడికి తలవం చారని ఆరోపించారు. భోపాల్‌లో మంగ ళవాం ంనాడు జరిగిన కాంగ్రెస్ కిసాన్ మహాచౌపాల్ కార్యక్రమంలో మాట్లాడుతూ, దేశాన్ని అమ్మేశారని, భారతీయుల డాటాను అమెరికా చేతిలో పెట్టారని మోదీని విమర్శించారు.'వ్యవసాయం, వ్యవసాయ ఉత్పత్తులతో ముడిపడిన కారణంగా అమెరికాతో వాణిజ్య ఒప్పందం నాలుగు నెలలుగా నిలిచిపోయింది. పార్లమెంటు ప్రసంగంలో కేవలం ఆర్మీ మాజీ చీఫ్ నవరణే గురించే నేను మాట్లాడలేదు. నా ప్రసంగం పూర్తికాగానే సొంత మంత్రులను కూడా సంప్రదించకుండా మోదీ ట్రంప్‌తో మాట్లాడారు. మహిళా ఎంపీలు దాడి చేయాల నుకున్నారంటూ అబద్ధాలు చెప్పారు. దానికి బదులుగా అమెరికాతో డీల్‌కు రెడీగా ఉన్నట్టు ఆయన సూటిగా చెప్పి ఉండవచ్చు. మోదీ కళ్లలో భయం స్పష్టంగా కనిపించింది' అని రాహుల్ అన్నారు.

## వామ్మో కొత్త వైరస్, గాలి ద్వారా ఎటాక్




హైదరాబాద్:హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్ ఇప్పుడు ఒక అప్రకటిత 'యుద్ధక్షేత్రం'గా మారింది. థాయ్‌లాండ్‌లో వన్యప్రాణులు అకస్మాత్తుగా మరణించిన ఘటనలు ప్రపంచవ్యాప్త జూ పార్కులను ఉలిక్కిపడేలా చేయగా, హైదరాబాద్ అధి కారులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా రక్షణ కవచాన్ని సిద్ధం చేశారు.కేవలం పరిసరాలను శుభ్రం చేయడమే కాకుండా, గాలి ద్వారా వ్యాపించే అదృశ్య వైరస్ కణా లను తుడిచిపెట్టడమే లక్ష్యంగా ఇక్కడ ఒక సైలెంట్ ఆపరేషన్ మొదలైంది. గాలి ద్వారా వైరస్ సోకకుండా అడ్డుకోవడమే తమ ప్రధాన యుద్ధనీతి అని జూ సిబ్బంది గట్టిగా చెబుతున్నారు. ఈ రక్షణ వ్యూహంలో భాగంగా అధికారులు పారిశుధ్యానికి సరికొత్త నిర్వచనం ఇచ్చారు. వైరస్ తన రూపాన్ని మార్చుకుంటూ ప్రాణాంతకంగా మారకుండా ఉండేందుకు ఎన్‌క్లోజర్ల లోపల, వెలుపల సోడియం హైపోక్లోరైట్ ద్రావణాన్ని భారీగా వినియోగిస్తున్నారు.కేవలం మనుషులకే పరిమితం అనుకున్న 'సోషల్ డిస్టెన్సింగ్' (సామాజిక దూరం) సూత్రాన్ని ఇప్పుడు వన్యప్రా ణులకూ వర్తింపజేస్తున్నారు. జంతువుల మధ్య అనవసరమైన సామీప్యత లేకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ, ఒక ఎన్‌క్లోజర్ నుంచి మరో ఎన్‌క్లోజర్‌కు తీసుకుంటున్నారు.

## ఉచిత బస్సు, పెన్షన్లు, కల్తీ పాలు-మంత్రులకు చంద్రబాబు కీలక ఆదేశాలు..



అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు ఇవాళ కేబినెట్ భేటీలో మంత్రులకు పలు అంశాలపై కీలక సూచనలు చేశారు. ఇందులో రాష్ట్రంలో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారిన పలు అంశాలతో పాటు ప్రభుత్వ పథకాలు కూడా ఉన్నాయి. వీటిపై ఎలా స్పందించాలన్న దానిపై మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు. అలాగే ఎప్ప టిలాగే తమ శాఖలపై మంత్రులు పట్టు సంపాదించాలని చం ద్రబాబు వారిని మరోసారి కోరారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో చంద్రబాబు ఆదేశాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.ఇవాళ కేబినెట్ భేటీలో ప్రధాన అజెండా ఆ మోదం తర్వాత మంత్రులతో మాట్లాడిన చంద్రబాబు...ప్రభుత్వ కార్యక్రమాలు క్షేత్రస్థాయికి చేరేలా చూడాలని సూచించారు. అలాగే తమ శాఖల్లో జరిగే కార్యక్రమాలు కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రభుత్వానికి రోజూ ఒక పరీక్షలాంటిదని చం ద్రబాబు తెలిపారు. ప్రజల విశ్వా సాన్ని నిలబెట్టుకోవడం కోసం బాధ్యతాయుతంగా పనిచే యాల న్నారు. అలాగే అసెంబ్లీలోనూ తమ శాఖలపై పూర్తి అవగా హనతో సమాధానాలు ఇవ్వాలని సూచించారు.మరోవైపు రాష్ట్రంలో దివ్యాంగులను ధ్రువపత్రాలతో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించింది. దీంతో పాటు వచ్చే నెల ఇవ్వాల్సిన పెన్ష న్లను ఈ నెల 28నే పంపిణీ చేయాలని నిర్ణయించారు. అలా గే అదే రోజు అసెంబ్లీకి సెలవు ఇవ్వబోతున్నారు. వైఎ స్సార్సీపీ వ్యవహారశైలిపై అప్రమ త్తంగా ఉండాలని మంత్రుల్ని బాబు కోరారు. దీంతో పాటు రాజమండ్రిలో కల్తీ పాల ఘటన, కేసుల తీసుకోవాలన్నారు.

# శిక్షణ కార్యక్రమం






**నేటి ప్రభాత దర్శిని ప్రత్యేక ప్రతినిధి**

రాబోయే 100 డేస్ హెల్త్ క్యాంపెయిన్ 02 మార్చి నుండి 09 జూన్ వరకు నిర్వహించబడనున్న దృష్ట్యా, ప్రచార కార్యక్రమంలో పాఠశాల ఆధారిత ఆరోగ్య కార్యకలాపాలకు సన్నద్ధత కల్పించుటకు, నేడు పెద్దపల్లి జిల్లాలో ఆర్‌బీఎస్కే బృందాలకు సీపీఆర్ శిక్షణా కార్యక్రమమును సమగ్ర జిల్లా అధికారుల కార్యాలయ సముదాయ భవనము లోని మినీ సమావేశ మందిరం యందు నిర్వహించడం జరిగినది అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తించబడిన ట్రైనర్స్ ఆఫ్ ట్రైనర్ డాక్టర్ నిస్సీ క్రిస్టియనా చే ఆర్‌బీఎస్కే బృందాలకు సీపీఆర్ శిక్షణ ఇవ్వడం జరిగినది అని అన్నారు. ఈ శిక్షణ పొందిన రాష్ట్రీయ బాల స్వాస్థ్ కార్యక్రమము యొక్క టీం లు పాఠశాల, కళాశాలలో పి.సి. ఆర్. పైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి అని అన్నారు. అన్ని ఆర్‌బీఎస్కే బృందాలు మానికిన్స్ శిక్షణా సామగ్రి పట్ల సరైన సంరక్షణ బాధ్యత వహించాలి వాటిని అవగాహనకు ఉపయోగించు కోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి కిరణ్ కుమార్, డిప్యూటీ డి ఎం ఎచ్ ఓ డాక్టర్ బి శ్రీరాములు ఆర్ బి ఎస్ కె డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా...

- ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి
- టీయూడబ్ల్యూజే ( ఐజేయు )2026డైరీ ఆవిష్కరణ



**నేటి ప్రభాతదర్శిని బాన్సువాడ ప్రతినిధి.** జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానాని ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం తిమ్మాపూర్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో టీయూడబ్ల్యూజే ( ఐజేయు )డైరీనీ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ, సమాజం అభివృద్ధి కి పాటు పడుతున్న జర్నలిస్టుల కోసం ఎల్లవేళల తన సహకారం ఉంటుందని చెప్పారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పాటు పడుతున్న టీయూడబ్ల్యూజే ( ఐజేయు) ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రజనీకాంత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ ఏ లతీఫ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాజేష్,పోశిరాం. చంద్రశేఖర్. శ్రీనివాసరావు కులకర్ణి మోహిన్. యూనుస్. సుధీర్ కుమార్. మహేష్ జర్నలిస్టు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నవజాత శిశువుకు అత్యుత్తమ చికిత్స

**నేటి ప్రభాత దర్శిని ప్రత్యేక ప్రతినిధి**



పెద్దపల్లి పట్టణానికి చెందిన ఒక మహిళ ప్రైవేటు ఆసుపత్రిలో ఈ నెల 6వ తారీకు రోజు ప్రసవము చేయించుకోవడం జరిగింది. ఈ మహిళకు నెలలు నిండక బరువుతక్కువగా ఉన్న కవల పిల్లలు జన్మించారు.నెలలు నిండక బరువుతక్కువ గా పుట్టడం వల్ల ఆ పిల్లలకు శ్వాసక్రియ లో ఇబ్బంది తలెత్తడం వల్ల ఊపిరి తీసుకోవడం కష్టంగా మారింది మరియు చాలా వేగంగా ఊపిరి తీసుకోవడం జరిగింది కావున శిశువులను పెద్దపల్లి మాతాశిశు హాస్పిటల్ లో అడ్మిట్ చేశారు... డాక్టర్ వాసు దేవ రెడ్డి , పిల్లల వైద్యుడు గారి నేతృత్వంలో పిల్లల వైద్యులు డాక్టర్ రవీందర్, డాక్టర్ అనూష రెడ్డి, డాక్టర్ రవి, డాక్టర్ సిరి చందన డాక్టర్ మహేష్ ఈ ఇద్దరు పిల్లలకి సిపిఎపి అనే పరికరం ద్వారా ఆక్సిజన్ అందిచడం వల్ల శ్వాసక్రియ క్రమంగా మెరుగుపడింది ఇన్ఫెక్షన్ రాకుండా తగు జాగ్రత్తలతోపాటు అవసరమైనా ఆంటిబయోటిక్ గ్లూకోస్ లతో శిశువులు పూర్తి గా కోలుకున్నారు తల్లి పాలు, కంగారు మదర్ కేర్ అవసరమైన మిల్క్ సప్లీమెంట్స్ తో క్రమ క్రమంగా బరువు కూడా పెరిగారు. 19రోజుల అడ్మిషన్ తరువాత ఆరోగ్యశీగా డిశ్చార్జ్ చేశారు మా నర్సింగ్ సిబ్బంది ఆ తల్లికి అవసరమైన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది..మళ్ళీ నెల నెల చెకప్స్ కోసం ఎప్పుడూ రావాలో కూడా చెప్పడం జరిగింది. కావున ఆ నవ జాత కవల శిశువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించిన పైన పేర్కొన్న పిల్లల వైద్యులను , ఎస్ ఎన్ సి యు సిబ్బంది ను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

# రాష్ట్ర ముదిరాజ్ మహాసభ బాన్సువాడ ఇన్చార్జిగా మంత్రి గణేష్ నియామకం.



**నేటి ప్రభాతదర్శిని బాన్సువాడ ప్రతినిధి.**

తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ బాన్సువాడ నియోజకవర్గం ఇన్చార్జిగా బాన్సువాడ మండలం ఇబ్రహీంపేట గ్రామానికి చెందిన మంత్రి గణేష్ నియమితులయ్యారు కామారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు భూపాల్ విజయవనం ముదిరాజ్ మంగళవారం ఆయనను అధికారికంగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా అధ్యక్షుడు భూపాల్ విజయ ఆనంద్ మాట్లాడుతూ ముదిరాజ్ సర్వతోముక అభివృద్ధి కోసం బాధ్యతగా నిర్మాణాత్మక ధోరణిలో విధులు నిర్వహిస్తూ సంఘాన్ని బలోపేతం చేయాలని అన్నారు సమాజంలోని యువత మహిళలు రైతులు కార్మికుల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు మంత్రి గణేష్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముదిరాజుల ఐక్యత అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తానని సంఘం బలోపేతానికి అందరి సమన్వయంతో పనిచేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పెద్దలు యువకులు పాల్గొని మంత్రి గణేష్ శుభాకాంక్షలు తెలిపారు.

# రేపటి నుండి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలు

- పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు
- జిల్లాలో 16 పరీక్ష కేంద్రాలు
- కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**నేటి ప్రభాత దర్శిని ప్రత్యేక ప్రతినిధి**

ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షల నిర్వహణ కి..పరీక్ష కేంద్రాల్లో పకడ్బంది ఏర్పాట్లు పూర్తి అయ్యాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులకు సూచించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ పై సంబంధిత శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, డిసిపి రాజమహేంద్ర నాయక్ లతో కలిసి మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి గూగుల్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....ఈ నెల 25వ తేది నుంచి వచ్చే నెల (మార్చి) 16వ తేదీ వరకు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ర్వహించడం జరుగుతుందని, జిల్లాలో మొత్తం 8605 విద్యార్థులు పరీక్షలు హాజరుకానున్నారు, ఇందులో 4211 ప్రథమ సంవత్సరం, 4394 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాయనున్నారని.... ఇందుకు జిల్లాలో 16 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కేంద్రాలలో క్లాక్ రూమ్ సౌకర్యం ఉండాలని... ఎట్టి పరిస్థితి లో మొబైల్ ఫోన్ లను లోపలికి తీసుకుపోకుండా పక్కాగా నిఘా పెట్టాలన్నారు విద్యార్థులు నిర్దేశించిన సమయంలోపు పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. పరీక్షలు రాసే విద్యార్థుల కోసం ఈ సారి రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా హాల్ టిక్కెట్ పైన క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేశారని...తద్వారా ఆ కోడ్ ను స్కాన్ చేస్తే సంబంధిత పరీక్ష కేంద్రాల వివరాలను (లోకేషన్) తెలుపుతుందన్నారు.

అలాగే పరీక్షల సమయంలో విద్యార్థులు మానసికంగా ఒత్తిడికి గురైతే , ఒత్తిడిని తట్టుకొని ప్రశాంతంగా పరీక్షలు వ్రాసేవిధంగా టేలి మానస్ నెం: 14416 కి ఫోన్ చేస్తే నిపునులు కౌన్సిలింగ్ ల ఇస్తారన్నారు అలాగే విద్యార్థులు సమస్యలను నివృత్తి చేసుకోనుటకు కంట్రోల్ రూమ్ నెం: 9550371371 కి ఫోన్ చేయవచ్చన్నారు. పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలు సజావుగా కొనసాగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అలాగే ముందస్తుగా క్షేత్రస్థాయిలో పర్యటించి పరీక్ష కేంద్రాల్లోని కల్పించిన వసతులను పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. 9 గంటల నుండి 12 గంటల వరకు విద్యార్థులు పరీక్ష కేంద్రంలోనే ఉండాలన్నారు ప్రశ్నపత్రాలను పరీక్ష కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరీక్షలు సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా, నిరంతరం విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు, అలాగే పరీక్ష కేంద్రాల వద్ద ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేసి, తగినన్ని మందులు నిల్వ పెట్టాలని వైద్య అధికారులకు సూచించారు, అవసరమైన పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని, అలాగే పరీక్షలు కేంద్రాల సమీపంలో జిరాక్స్ షాపులను మూసి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు, వేసవి దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన త్రాగునీరు సమకూర్చి, కేంద్రాల పరసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు, అలాగే జవాబు పత్రాలను పగడ్బందీగా తీసుకువెళ్లేందుకు పోస్టల్ శాఖ, పోలీసు శాఖలు సమన్వయంతో వ్యవహరించి, పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలని అన్నారు వివిధ ప్రాంతాలనుండి వచ్చే విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ప్రత్యేక ఆర్‌టిసి బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆయన ఆదేశించారు. గతం లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షలను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించామని...ఈసారి కూడా జాగ్రత్తగా వ్యవహరించాలని, పరీక్షలను విజయవంతం చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అధికారులకు సూచించారు. డిసిపి రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద నిబందనల మేరకు 144 సెక్షన్ ఏర్పాటు తో పాటు ప్రశ్న పత్రాలు పరీక్ష కేంద్రాలకు తీసుకొని వెళ్లె సమయంలో బందొబస్తు ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డివో లు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జితేందర్ రెడ్డి , తహసీల్దార్ లు, విద్యాశాఖ, మెడికల్, ఆర్టీసీ సంబంధిత శాఖ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమీక్ష సమావేశం






**నేటి ప్రభాత దర్శిని ప్రత్యేక ప్రతినిధి**

సిరిసిల్లజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత సిరిసిల్ల ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారుల తో జిల్లా కార్యాలయంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయబడినది. ఈ సమీక్షలో జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రమాదకర లక్షణాలు గల గర్భిణీ స్త్రీలను గుర్తించి పరీక్షించి అవగాహన కల్పించి డాక్టర్ పర్యవేక్షణలో చెకప్ లు, ఐరన్ ఫోలిక్ మాత్రలను అందించవలసిందిగా సూచిస్తూ, సాధారణ ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరుగునట్లు ప్రోత్సహించవలసిందిగా సూచిస్తూ, ఆరోగ్య కేంద్ర పథకాల నిర్దేశిత లక్ష్యాలు సాధించవలసిందిగా సూచించినారు. ఈ కార్యక్రమంలో మాతా శిశు సంరక్షణ పోగ్రామ్ అధికారి డాక్టర్ నాగేంద్రబాబు, డాక్టర్ సంపత్, డాక్టర్ రామకృష్ణ ప్రాథమిక కేంద్ర వైద్యాధికారులు పాల్గొన్నారు

# ఇంటర్, 10వ తరగతి పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలి - సీఎస్

**ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ థియరీ పరీక్షల నిర్వహణ**
**పరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యమైనా అనుమతి**
**ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి**
**పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి**
**10వ తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్**






**నేటి ప్రభాత దర్శినికరీంనగర్ ఫిబ్రవరి- 24**

ఇంటర్ పరీక్షలను రాష్ట్రంలో కట్టుదిట్టంగా నిర్వహించాలని సి.ఎస్.కే రామకృష్ణారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సీఎస్ కె.రామ కృష్ణ రావు ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కరీంనగర్ కలెక్టరేట్ నుంచి ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ కె.రామ కృష్ణ రావు మాట్లాడుతూ, ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యమైనా విద్యార్థులను అనుమతించాలని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాలకు ఎవరికీ సెల్ ఫోన్ తీసుకుని రావడానికి అనుమతి లేదని, సీసీ కెమెరాల సమక్షంలోనే ప్రశ్నాపత్రాలు సీల్ ఓపెన్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ప్రవేశద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని,పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుధ్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్




**సిరిసిల్ల/ తంగళ్ళపల్లి, ఫిబ్రవరి 24** ఈ నెల 25 వ తేదీ నుంచి వచ్చే నెల 16వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల్లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించారు. సిరిసిల్లలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, సహస్ర జూనియర్ కళాశాల, సాయిశ్రీ జూనియర్ కళాశాల అలాగే తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లిలోని టీజీఎస్ డబ్ల్యూఆర్జేసీ కళాశాలలో చేసిన ఏర్పాట్లను మంగళవారం పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లాలోని 16 పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు చెందిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 4046, సెకండ్ ఇయర్ విద్యార్థులు 4060 పరీక్షకు హాజరు కానున్నారని పేర్కొన్నారు పరీక్షలు ఈ నెల 25వ తేదీ నుంచి వచ్చే నెల (మార్చి 16వ తేదీ) దాకా నిర్వహించనున్నారని, ఉదయం 9 గంటలకు మొదలై మధ్యాహ్నం 12 గంటల వరకు చేపట్టనున్నారని తెలిపారు. పరీక్షల పర్యవేక్షణకు వివిధ శాఖల అధికారులతో బృందాలు ఏర్పాటు చేశామని వివరించారు.పరిశీలనలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శరత్ , తంగళ్ళపల్లి మండలం తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, తదితరులు ఉన్నారు.

# వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**- నాలుగు దశల్లో రూ.695 కోట్ల మాస్టర్ ప్లాన్ -**

**- తొలి దశ పనులు 2027 మార్చి 31లోపు పూర్తి చేయాలి**

**- నిత్య అన్నదాన సత్రం నిర్మాణానికి రూ.25 లక్షల విరాళం ప్రకటించిన మంత్రి**

**నేటి ప్రభాత దర్శినిహైదరాబాద్/వేములవాడ,**
వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థానంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రులు హైదరాబాద్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఆలయ విస్తరణ, అభివృద్ధి మొత్తం నాలుగు దశల్లో రూ.695 కోట్ల వ్యయంతో మాస్టర్ ప్లాన్ రూపొందించగా, అందులో తొలి దశకు సంబంధించిన రూ.111.25 కోట్ల పనుల పురోగతిపై సమీక్షించారు. తొలి దశ పనులు 2027 మార్చి 31లోపు పూర్తి చేయాలని, ఈ ఏడాది వర్షాకాలం రాకముందే రూఫ్ లెవల్ పనులు పూర్తిచేయాలని కాంట్రాక్టర్లను మంత్రి ఆదేశించారు.
వేములవాడ దేవాలయంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, భక్తుల సౌకర్యాల మెరుగుదల, మౌలిక సదుపాయాల విస్తరణపై విస్తృతంగా చర్చించారు. పనులు వేగవంతం చేసి, రాజన్న సన్నిధికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని సూచించారు. ఆలయ అభివృద్ధి పనుల వివరాలుశృంగేరి పీఠాధిపతి సూచనల మేరకు ఆలయ అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.ఒకేసారి 500 మంది కూర్చునేలా నిత్య కళ్యాణ మండపం నిర్మాణ పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు.మహా మండపం నిర్మాణంలో రాఫ్ట్ పనులు ఇప్పటికే పూర్తి అయ్యాయని వివరించారు.నిత్య అన్నదాన సత్రం నిర్మాణాన్ని అన్ని వసతులతో చేపట్టాలని ఆదేశించారుదాతల సహకారంతో అన్నదాన సత్రానికి రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా మొదటి విరాళంగా మంత్రి కొండా సురేఖ 25 లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించారు..విప్ ఆది శ్రీనివాస్ కొండా సురేఖ కు కృతజ్ఞతలు తెలిపారు.భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టిచెరువు కట్టపై జరుగుతున్న ట్యాంక్ బండ్ పనుల పురోగతిపై మంత్రి కొండా సురేఖ వివరాలు తెలుసుకున్నారు. చిన్నపిల్లలతో వచ్చే తల్లులకోసం ఫీడింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు..భక్తుల కోసం తగిన టాయిలెట్లు నిర్మించాలని సూచించారు.రాజన్న ఆలయంలో కోడెల సంరక్షణకు ప్రత్యేక వెటర్నరీ డాక్టర్ను నియమించడంతో పాటు, భక్తుల కోసం పూర్తి స్థాయిలో వైద్యులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.దేవాలయంలో వాడిన పూలతో అగరబత్తీలు తయారు చేసి ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.శ్రీశైలం దేవస్థానం తరహాలో శివ స్తోత్రాలతో మ్యూజిక్ ఏర్పాటు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హరీష్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, దేవాదాయశాఖ సలహాదారు గోవింద హరి, శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈఓ రమాదేవి, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు

# అక్రమాలకు పాల్పడిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి'



**కారేపల్లి, ఫిబ్రవరి 24 :** మహిళల పేరుతో అక్రమంగా రుణాలు తీసుకున్న విజేత మండల మహిళా సమాఖ్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండెబోయిన ఉమావతి డిమాండ్ చేశారు. మంగళవారం కారేపల్లిలో జరిగిన ఐద్వా సమావేశంలో ఆమె మాట్లాడుతూ విజేత మండల మహిళా సమైక్య సిబ్బంది మొట్లగూడెం, పేరేపల్లి, మాదారం, పోలంపల్లి గ్రామ సమాఖ్యల పరిధిలోని గ్రామాలలోని గ్రూపు సభ్యుల పేరుతో అక్రమంగా సీసీఐఎఫ్, స్త్రీ నిధి రుణాలు తీసుకున్నారన్నారు. రుణాలు మంజూరు చేయించే సందర్భంలో పర్సంటేజీ తీసుకొవడమే కాకుండా ఏకంగా గ్రూపు సభ్యుల పేరుతో రుణాలు తీసుకుని తామే తిరిగి చెల్లిస్తామని నమ్మబలికి కొంతకాలం చెల్లించారన్నారు. అక్రమంగా తీసుకున్న రుణాలను చెల్లించకపోవడంతో బ్యాంక్ అధికారులు అమాయక గ్రూపు సభ్యులు కట్టాలని ఇబ్బందులు పెడుతున్నారన్నారు. గ్రూపు సభ్యులకు చెందిన పొదుపు ఖాతాలను హోల్డ్‌లో పెట్టడం, జప్తి చేస్తామని బెదిరిస్తున్నారన్నారు.అక్రమంగా రుణాలు తీసుకున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వారి నుండి రుణాలను రికవరి చేయాలని డిమాండ్ చేశారు. స్వయం సహాయక సంఘాల రుణాలు మంజూరులో పారదర్శకత లోపించిందని, డ్వాక్రా మహిళలకు విధివిధానాలను తెలియజేప్పే వారే అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. వీరిపై సరైన అజమాయిషి లేకపోవటమే దీనికి కారణమన్నారు. గ్రూపు రుణాలపై సోషల్ ఆడిట్ నిర్వహించి అక్రమాలను వెలికి తీయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత గ్రూపు సభ్యులకు న్యాయం చేయకుంటే అందోళన తీవ్రం చేస్తామని హెచ్చరించారు.లక్ష్మి, రమాదేవి, స్వరూప రాణి, పద్మ, కోటమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

# మావోయిస్టు అగ్రనేత గణపతి ఆచూకీ లభ్యం

**హైదరాబాద్, ఫిబ్రవరి 24:** కొన్ని దశాబ్దాల పాటు మావోయిస్టు పార్టీని నడిపించిన అగ్రనేత గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ రావు ఆచూకీ లభ్యమైంది. గత కొన్నేళ్లుగా భారత్ పొరుగునున్న నేపాల్‌లో ఆయన మకాం వేశారు. తీవ్ర అనారోగ్యంతో ఆయన బాధపడుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన నడవలేని పరిస్థితిలో ఉన్నారు. అయితే గణపతిని భారత్‌కు రప్పించేందుకు తెలంగాణ పోలీసులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. వృద్ధాప్యం కారణంగా మావోయిస్టు పార్టీ కార్యదర్శి పదవిని గణపతి వదిలిపెట్టిన సంగతి తెలిసిందే.
పోలీసుల ఎదుట దేవ్ జీ..మరో వైపు హైదరాబాద్‌లో పోలీస్ ఉన్నతాధికారుల ఎదుట నలుగురు కీలక మావోయిస్టులు లొంగిపోనున్నారు. మావోయిస్టు కేంద్ర కమిటీ సెక్రటరీ దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావు, కేంద్ర కమిటీ సభ్యులు మల్లా రాజిరెడ్డితోపాటు నున్నె నరసింహారెడ్డిలు లొంగిపోనున్నారు.ఆసిఫాబాద్



అడవుల్లో..ఇటీవల ఆసిఫాబాద్ అడవుల్లో ఎస్ఐబీ ఎదుట దేవ్ జీతోపాటు మల్లా రాజిరెడ్డి లొంగిపోయిన సంగతి తెలిసిందే. అదీకాక దేవ్ జీతోపాటు పలువురు అగ్రనేతలు మధ్యప్రదేశ్ నుంచి ఛత్తీస్‌గఢ్ తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టలకు చేరుకున్నారంటూ నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. ఈ నేపథ్యంలో కర్రెగుట్టల ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహించాయి. ఈ సందర్భంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మరణించిన విషయం విదితమే.చరిత్రగా మావోయిస్టు పార్టీ..2026, మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకొంది. ఆ దిశగా వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. దీంతో మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల్లో భద్రతా బలగాలు నిరంతరం కూంబింగ్ చేపట్టాయి. ఈ సందర్భంగా జరిగిన పలు ఎన్‌కౌంటర్లలో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. వేలాది మంది ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. పలువురు అరెస్టయ్యారు.భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లలో పలువురు అగ్రనేతలు సైతం మృతి చెందిన సంగతి తెలిసిందే. అయితే మావోయిస్టు అగ్రనేత గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణరావు పోలీసులకు చిక్కితే.. మావోయిస్టు పార్టీ చరిత్రగా మిగిలిపోయే అవకాశం ఉందనే ఒక చర్చ సాగుతోంది.

# ఏటీఎం నగదు దొంగ అరెస్ట్

## రూ.34,90,000/- నగదు స్వాధీనం.


**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, :** ఏటీఎం నగదు రవాణా వాహనం నుండి నగదు అపహరణ చేసిన కేసును గచ్చిబౌలి పోలీసులు ఛేదించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నార్సింగి ఏసీపీ రమణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 12వ తేదీన గోపనపల్లి తండా ప్రాంతంలో ఏటీఎంలకు నగదు సరఫరా చేస్తున్న వాహనం నుండి రూ.56 లక్షల నగదు అపహరణకు గురైంది. తమకు అందిన ఫిర్యాదు మేరకు అదే రోజు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు. కేసుదర్యాప్తులో భాగంగా సంఘటనా స్థల పరిశీలన, సీసీటీవీ ఫుటేజ్ సేకరణ, సాంకేతిక ఆధారాల విశ్లేషణ, సంబంధిత సిబ్బంది విచారణ చేపట్టారన్నారు. సికింద్రాబాద్ డైమండ్ పాయింట్ నివాసి అయిన నిందితుడు బడిగెరే అజిత్ కుమార్ ఏ శివ (34) సంగెం సెక్యూరిటీ ఏజెన్సీలో డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లా బొమ్మనహాల్ స్వస్థలం. ఏటీఎంలో నగదు ఫిల్ చేస్తున్న సమయంలో సహచరులు వాహనం బయట ఉన్న అవకాశాన్ని



ఉపయోగించుకుని అజిత్ కుమార్ వాహనాన్ని నగదుతో సహా తీసుకొని పారిపోయాడు. కొంతసేపు తోటి సిబ్బందిని మభ్యపెట్టి గద్దర్ చౌరస్తా, నల్లగండ్ల ప్రాంతాలకు వెళ్లి నగదు ఉన్న ట్రంక్ బాక్స్‌ను తీసుకుని వాహనాన్ని అక్కడే వదిలి ఆటోలో పారిపోయాడని తెలిపారు.అదే రోజు రాత్రి ఆర్టీసీ క్రాస్ రోడ్స్ ప్రాంతంలోని ఒక లాడ్జ్‌లో సాధారణ ప్రయాణికుడిలా దిగాడన్నారు. యాక్స్ బ్లేడ్‌తో నగదు పెట్టెను తెరిచి డబ్బును బ్యాగ్‌లో పెట్టుకుని ఈనెల 13వ తేదీన అనంతపూర్‌కు వెళ్లాడు. అనంతరం బళ్లారి, బెంగళూరు, పుణే ప్రాంతాల్లో తిరుగుతూ పోలీసులను తప్పించుకునే ప్రయత్నం చేశాడు. సాంకేతిక ఆధారాలతో నిందితుడి కదలికలను ట్రాక్ చేసిన పోలీసులు మంగళవారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయంలో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. అదే రోజు విచారణలో అతని వద్ద నుంచి రూ.34,90,000/- నగదు స్వాధీనం చేసుకుని సీజ్ పంచనామా నిర్వహించామని తెలిపారు. మిగిలిన నగదును జల్సాల కోసం వాడుకున్నట్లు నిందితుడు ఒప్పుకున్నాడన్నారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించామన్నారు. డ్రైవర్ల నియామకంలో నిర్లక్ష్యం వహించిన సంగం సెక్యూరిటీ ఏజెన్సీపై ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీస్ రెగ్యులేషన్ చట్టం--2005 ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సందర్భంగా ఈ కేసు దర్యాప్తులో భాగంగా అప్రమత్తంగా వ్యవహరించి నిందితుడి అనుమానాస్పద కదలికలను గమనించి పోలీసులకు సమాచారం అందించిన ఎస్వీఆర్ బస్ ట్రావెల్స్ డ్రైవర్ ఉమాకాంత్‌ను పోలీసులు అభినందించారు.ఈ కేసును డీసీపీ శేరిలింగంపల్లి జోన్ సీ హెచ్ శ్రీనివాస్ పర్యవేక్షణలో, అదనపు డీసీపీ ఉదయ్ కుమార్ రెడ్డి మార్గదర్శకత్వంలో, నార్సింగి సీసీఎస్ మాదాపూర్ సహకారంతో గచ్చిబౌలి పోలీసులు, డిటెక్టివ్ విభాగం, క్రైమ్ బృందం సమన్వయంతో ఛేదించారు.

# గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయకండి.

**హైదరాబాద్, ఫిబ్రవరి 24:**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న గాంధీ సరోవర్ ప్రాజెక్టును ఉద్దేశించి మహాత్మా గాంధీ మునిమనవడు తుషార్ గాంధీ చేసిన ట్వీట్ ఇప్పుడు తీవ్ర ఆసక్తికరంగా మారింది. హైదరాబాద్‌లో గాంధీ విగ్రహ ఏర్పాటు కోసం.. అక్కడ ఉన్న ఇళ్లను కూల్చేసి.. స్థానికులను వారి ఇళ్ల నుంచి వెళ్లగొట్టడం సరైన నిర్ణయం కాదని తుషార్ గాంధీ ట్వీట్ చేశారు. మహాత్మా గాంధీ ఆశయాలకు ఇది విరుద్ధమని పేర్కొన్నారు. ఒకవేళ గాంధీజీ బతికి ఉంటే తన పేరు మీద, తన విగ్రహ నిర్మాణం కోసం ఇలాంటివి చేయొద్దని చెప్పేవారని.. అందుకే ఈ గాంధీ విగ్రహ ఏర్పాటును వెంటనే ఆపాలని తుషార్ గాంధీ తెలిపారు.విగ్రహాల ఏర్పాటు కంటే పేద ప్రజల కనీస అవసరాలే తనకు ముఖ్యమని గాంధీజీ నమ్మేవారని ఈ సందర్భంగా తుషార్ గాంధీ పేర్కొన్నారు. అలాంటిది ఆయన విగ్రహాన్ని పెట్టడం విరుద్ధమని తెలిపారు. ఈ నేపథ్యంలోనే గాంధీ విగ్రహం ఏర్పాటు కోసం ఇండ్లను కూల్చేయడాన్ని ఆపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తుషార్ గాంధీ విజ్ఞప్తి చేశారు.మూసీ సుందరీకరణ




పేరుతో.. నది ఒడ్డున గాంధీ సరోవర్ ప్రాజెక్టులో భాగంగా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ చర్యలు చేపట్టింది. ఇళ్లను కూల్చి విగ్రహం కోసం స్థలాన్ని సేకరించడం గాంధేయ విధానం కాదని తుషార్ గాంధీ తెలిపారు. మూసీ సుందరీకరణ పేరుతో లక్షన్నరకు పైగా ఇళ్లను నేలమట్టం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని పేర్కొన్నారు.హిమాయత్ సాగర్ నుంచి ప్రారంభమైన మూసీ నదికి దాదాపు 900 మీటర్ల దూరంలో ఉన్న భూములను రాష్ట్ర ప్రభుత్వం సర్వే చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం ఏకంగా 24 వేల ఎకరాలను సేకరించాలని ప్రణాళికలు వేసింది. రూ.1.5 లక్షల కోట్లతో చేపట్టనున్న మూసీ సుందరీకరణ కోసం 1.5 లక్షలకు పైగా కుటుంబాలను అక్కడి నుంచి తరలించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తోందనే విమర్శలు ఉన్నాయి. అయితే మూసీ సుందరీకరణ ప్రాజెక్టులో భాగంగా కేవలం 3200 ఎకరాలు మాత్రమే సేకరిస్తామని.. 10 వేల నిర్మాణాలే ప్రభావితం అవుతాయని గతేడాది డిసెంబర్ నెలలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో సర్కార్ పేర్కొంది.

# రైతుభరోసా 5 సార్లు ఇవ్వాల్సి ఉంటే రెండు సార్లు ఎగనామం

**హైదరాబాద్, ఫిబ్రవరి 24:**
రైతుభరోసా ఇవ్వకుండా ఉండటానికి మేమేమ్నా దివానాగాళ్లమా అని ఎన్నికల ముందు చెప్పిన ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి.. ఇప్పుడు తాము దివానాగాళ్లమని ఒప్పుకుంటున్నట్టేనా..? అని బీఆర్ఎస్ నాయకుడు, రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి ప్రశ్నించారు. ఈ విషయమై ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ బుద్ధి ఏంటో తెలుసు కాబట్టే.. వాళ్లు వస్తే రైతుబంధుకు రాం రాం అంటారని.. ఎన్నికల సమయంలోనే తెలంగాణ జాతిపిత కేసీఆర్ స్పష్టంగా చెప్పారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు అదే పని చేస్తోందని మండిపడ్డారు.అధికారంలోకి రాగానే ఎకరానికి ఏడాదికి రూ.15వేలు ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి.. రూ.15 వేలు కాదు కదా.. కనీసం కేసీఆర్ ఇచ్చినట్టుగా రూ.10 వేలు కూడా ఇవ్వకుండా ఎగ్గొట్టారని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకు మొత్తం ఐదు సార్లు రైతుభరోసా ఇవ్వాల్సి ఉంటే.. కేవలం ఒకసారి మాత్రమే రైతుభరోసా ఎకరానికి ఏడాదికి రూ.12 వేలు ఇచ్చారన్నారు . 2023-24



యాసంగి రైతుబంధు కోసం కేసీఆర్ సర్కారు నిధులు సమకూర్చి పెట్టి వెళితే.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వాటిని కాంట్రాక్టర్లకు ఇచ్చిందని ఆరోపించారు.డిసెంబర్‌లో ఇవ్వాల్సిన రైతుబంధు.. మే నెల వరకు ఇచ్చారని... అప్పుడు కూడా లోక్ సభ ఎన్నికలు ఉండటంతో ఇచ్చారని చెప్పారు. 2024 వానాకాలం పూర్తిగా ఎగ్గొట్టారని తెలిపారు. ఇక 2024-25 యాసంగికి మూడెకరాల వరకు ఇచ్చి మిగతా వారికి ఎగ్గొట్టారని వివరించారు. ఆ తర్వాత 2025 వానాకాలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు లేదా సర్పంచ్ ఎన్నికలు పెట్టాలనే ఉద్దేశంతో మొటిసారి రైతుభరోసా ఇచ్చారన్నారు. ఇప్పుడు యాసంగి పంటకు వచ్చే సరికి మళ్లీ ఎగనామం పెట్టారని అన్నారు. దానికి కూడా శాటిలైట్ సర్వే అని.. సాగు చేసిన వారికే రైతు భరోసా అని కొర్రీలు పెట్టడంపైనా వై.సతీష్ రెడ్డి మండిపడ్డారు.రైతులను పూర్తిగా ఆగం చేసిన రేవంత్ రెడ్డి.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వానాకాలం రైతు భరోసా జూన్, జులై నెలల్లో, యాసంగి రైతు భరోసా డబ్బులు డిసెంబర్ నెలలో అందేవని సతీష్ రెడ్డి గుర్తు చేశారు. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక రైతులను పూర్తిగా ఆగం నీరుగారుస్తున్నారని.. పెట్టుబడికి డబ్బుల్లేక రైతులు పంటలు వేయలేని పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ సర్కారు వచ్చాక రైతుల బతుకులను పూర్తిగా రోడ్డున పడేశారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పూర్తిగా రైతు వ్యతిరేకి అని దీని ద్వారా మరోసారి స్పష్టమైందన్నారు.

# ఖమ్మం జిల్లాలో టీటీడీ శ్రీవారి ఆలయం.. 20 ఎకరాలు కేటాయించిన తెలంగాణ సర్కార్

**ఖమ్మం జిల్లా :** ఆధ్యాత్మిక చరిత్రలో మరో సరికొత్త సువర్ణ అధ్యాయం మొదలు కాబోతుంది. ఇప్పటికే ఖమ్మం జిల్లాలలో భద్రాచలం రామయ్య భక్తులకు దర్శనం ఇస్తున్నాడు. దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రచలాన్ని దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులు దర్శించుకొని మట్టుక్కులు చెల్లించుకుంటున్నారు. ఇక కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవారు సైతం జిల్లాలో కొలువుదీరనున్నారు.భద్రాచలం రామయ్య పాదముద్రలతో పునీతమైన ఖమ్మం నేల ఇప్పుడు తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మించే శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రంతో మరింత ఆధ్యాత్మికతను సంతరించుకోనుంది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సోమవారం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ప్రజల చిరకాలవాంఛ నెరవేరుస్తూ ఖమ్మం నగర సమీపంలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి భూమిని కేటాయిస్తూ మంత్రి మండలి ఆమోదం



తెలిపింది. ధంసలాపురం రెవెన్యూ పరిధిలో 20 ఎకరాల భూమిని తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మించే శ్రీవారి ఆలయానికి కేటాయిస్తూ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది.ఖమ్మం జిల్లాలో టీటీడీ ఆలయ నిర్మాణ ఆవశ్యకతను గతంలో జిల్లాకు చెందిన వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. స్వయంగా సీఎంను కలిసి జిల్లాలో భక్తుల ఆసక్తిని దృష్టిలో ఆలయ నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయించాలని రిక్వెస్ట్ చేశారు. ఇప్పటికే భద్రాచలం ఆలయంలో ఖమ్మం జిల్లాలకు ప్రపంచఖ్యాతి వచ్చిందని.. తిరుమల వెళ్లలేని సామాన్య భక్తుల కోసం శ్రీవారి ఆలయాన్ని నిర్మించేందుకు సహకరించాలని కోరారు. తుమ్మల విజ్ఞప్తిపై సీఎం రేవంత్ సానుకూలంగా స్పందించారు. ఖమ్మం జిల్లాకే చెందిన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో మాట్లాడి భూకేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం జరిగిన కేబినెట్ భేటీలో ఆలయ నిర్మాణానికి ఆమోదముద్ర పడింది.దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం ఆలయ ప్రాంగణంలో అత్యాధునిక వసతులు కల్పించనున్నారు.

బుధవారం,
ఫిబ్రవరి 25 2026
నేటి ప్రభాతదర్శిని



## మద్యం స్కాంలో అవినాశ్ రెడ్డికి చుక్కెదురు



**అమరావతి, ఫిబ్రవరి 24:** ఏపీ లిక్కర్ స్కాం కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఏ 7గా ఉన్న ముప్పిడి అవినాశ్ రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట దక్కలేదు. అతడికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు ధర్మాసనం నిరాకరించింది. మంగళవారం ముందస్తు బెయిల్ కోసం ముప్పిడి అవినాశ్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో అతడికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. అంతేకాకుండా.. ఫిబ్రవరి 26వ తేదీన విచారణాధికారి ఎదుట లొంగిపోవాలని అతడికి షరతు విధిస్తూ ఆదేశించింది.ఆ తర్వాత బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించాలంటూ అవినాశ్ రెడ్డికి సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ లిక్కర్ స్కాం వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో ముప్పిడి అవినాశ్ రెడ్డి ..శ్రీలంకలో తలదాచుకున్నారు. ఈ లిక్కర్ స్కాం కేసులో దోచిన నగదును ముప్పిడి అవినాశ్ రెడ్డి ద్వారా రాజ్ కసిరెడ్డి విదేశాల్లో దాచారంటూ.. అందుకు సంబంధించిన అనుమానాలు బలంగా ఉన్నాయంటూ దేశంలోని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు గతంలోనే అభిప్రాయపడింది.

## గుంటూరు ఛానల్ ఆధునీకరణకు ప్రభుత్వం సిద్ధం



**అమరావతి, ఫిబ్రవరి 24:** గుంటూరు ఛానల్ ఆధునీకరణపై ఏపీ శాసనమండలిలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు ప్రశ్న లేవనెత్తారు. గుంటూరు ఛానల్ సంబంధిత కట్టలు దెబ్బతిన్నాయని తెలిపారు. మంగళగిరి పట్టణం నుంచి మురుగు నీరంతా ఈ ఛానల్‌లో కలుస్తోందని చెప్పారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ఈ ఛానల్ మంత్రి నారా లోకేశ్(వీఅఅఅర్‌వతీ నియోజకవర్గ పరిధిలో ఉండటంతో ఆయనే ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హనుమంతరావు కోరారు.ఈ ప్రశ్నపై నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానిమస్తూ.. గుంటూరు ఛానల్ ఆధునీకరణకు 369 కోట్ల రూపాయలతో అంచనాలు రూపొందించారని తెలిపారు. ఈ అంచనాల అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. 2014-19లో అప్పటి టీడీపీ ప్రభుత్వం రూ.370 కోట్ల నిధులు మంజూరు చేస్తూ జీఓ జారీ చేసిందన్నారు. అయితే.. 2021లో ఆ నిధులను రద్దుచేస్తూ కొత్త అంచనాలు రూపొందించాలని నిర్ణయించినట్లు గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.369 కోట్లతో పనులు చేపట్టడానికి సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారుఛానల్ పొడిగింపునకు రూ.285 కోట్లు విడుదల చేశామని మంత్రి నిమ్మల వెల్లడించారు. మంగళగిరిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గుంటూరు ఛానల్‌లో మురుగు కలవకుండా చూడాలని, దీనిపై మంత్రి నారా లోకేశ్ కూడా స్పందించి చర్యలు తీసుకోవాలని ఆలపాటి రాజా కోరారు. దీనిపై మంత్రి లోకేశ్ స్పందిస్తూ.. మొదటి దశ కింద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుచేయాలని నిర్ణయించామని తెలిపారు.

## మోహన్ బాబు యూనివర్సిటీలో




## బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య


**అమరావతి :** ప్రముఖ సినీ నటుడు మోహన్ బాబు యూనివర్సిటీలో ఓ విద్యార్థిని సుసైడ్ చేసుకుంది. బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థిని(22) కాలేజీ బయటే ఓ ప్రైవేట్ హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్నది. ఏం జరిగిందో తెలియదు కానీ మంగళవారం హాస్టల్లో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. గమనించిన హాస్టల్ సిబ్బంది వెంటనే ఆమెను నారావారిపల్లి హాస్పిటల్‌కు తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

## ఆ మూడు నగరాలను పర్యాటక హబ్‌లుగా తీర్చిదిద్దడమే లక్ష్యం: మంత్రి దుర్గేశ్



**అమరావతి, ఫిబ్రవరి 24:** ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో విశాఖ నగరం కీర్తి కిరీటంగా నిలుస్తుందని మంత్రి కందుల దుర్గేశ్( పేర్కొన్నారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల్లో భాగంగా విశాఖపట్నం దక్షిణ ఎమ్మెల్యే సీహెచ్ వంశీ కృష్ణ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. విశాఖపట్నం పరిసర ప్రాంతాల అభివృద్ధికి రూ.8,650 కోట్ల పెట్టుబడులతో 50 ఎంవోయూ ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు మంత్రి తెలిపారు. హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో విశాఖను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు.సీ-ప్లేన్, క్రూజ్ సర్క్యూట్, హెలీ టూరిజంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు మంత్రి దుర్గేశ్ చెప్పారు. విశాఖను అడ్వెంచర్ , యాంకర్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ప్రసాద్ స్కీమ్ కింద సింహాచలం దేవస్థానానికి రూ.54.04 కోట్లు, స్వదేశీ దర్శన్ 2.0 కింద బొర్రా గుహల అభివృద్ధికి రూ.28.87 కోట్లు మంజూరు చేసి పనులు వేగవంతం చేశామని వివరించారు. రుషికొండ, తిమ్మాపురం, సాగర్ నగర్ బీచ్, గోస్తనీ బ్యాక్ వాటర్స్‌లో స్కూబా డైవింగ్, పారా మోటరింగ్ వంటి 10 రకాల జలక్రీడలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు(పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడంతో మరింత ఊతం వచ్చిందని మంత్రి అన్నారు. క్యారవాన్ పాలసీలో భాగంగా అన్ని ప్రాంతాల్లో క్యారవాన్ పార్కుల ఏర్పాటుకు నిర్ణయం

## వైసీపీ పాలనలో ఎన్నో విధ్వంసాలు



**అమరావతి, ఫిబ్రవరి 24:** గత వైసీపీ పాలనలో ఎన్నో విధ్వంసాలు చూశామని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఏపీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మంగళవారం తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. దేవాలయాలపై దాడులు జరిగాయని ప్రశ్నిస్తే కేసులు పెట్టారన్నారు. రాముడి విగ్రహం ధ్వంసం చేశారని ప్రశ్నిస్తే తనపైనే దాడికి దిగారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ప్రక్షాళన కోసం ఈవోను నియమించామని చెప్పారు.తన దృష్టికి వచ్చిన నేషనల్ డైయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఎన్‌డీడీబీ) రిపోర్ట్ వివరాలు వెల్లడించానని తెలిపారు. శ్రీవారి లడ్డూ విషయంలోనే కాదు.. అనేక విషయాల్లో తప్పు చేశారంటూ వైసీపీ నేతలపై ఆయన మండిపడ్డారు. కుట్ర కోణాన్ని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. 59.71లక్షల కేజీల రసాయనాలతో కూడిన నెయ్యిని లడ్డూ తయారీలో వినియోగించారని వివరించారు. తద్వారా రూ. 234.51 కోట్ల అక్రమాలకు పాల్పడ్డారంటూ వైసీపీ అగ్రనేతలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.ల్యాబ్‌ల కళ్లుగప్పి నెయ్యి టెండర్లు దక్కించుకున్నారని విమర్శించారు. 2019 - 24 మధ్య రసాయనాలతో తయారు చేసిన నెయ్యితో 20 కోట్ల లడ్డూలు తయారు చేశారని పేర్కొన్నారు. అధికారులు, నిపుణులు అందరూ కలిసి కుట్రలు చేశారని సీఎం చంద్రబాబు గణాంకాలతో సహా వివరించారు. 2026 జనవరి 23న ఈ కల్తీ లడ్డూ వ్యవహారంలో సీబీఐ చార్జ్‌షీట్ వేసిందని గుర్తు చేశారు. అలిపిరి ఘటనలో శ్రీవేంకటేశ్వర స్వామి వారే తన ప్రాణాలను కాపాడారని సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు.కల్తీ నెయ్యి వినియోగం లాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు సిట్ వేయాలని ఆలోచించినట్లు ఏపీ సీఎం తెలిపారు. సిట్ ఏర్పాటును వైసీపీ నేతలు సుప్రీంకోర్టులో సవాల్ చేశారని గుర్తు చేశారు. రాజకీయ వివాదం ఉండొద్దనే కేంద్ర, రాష్ట్ర అధికారులతో సిట్ ఏర్పాటు చేశామని వివరించారు. సీబీఐ ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీం సూచించిందన్నారు. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సీబీఐ రిపోర్టు పంపిందని పేర్కొన్నారు. సుబ్రహ్మణ్యస్వామి పిటిషన్‌ను సైతం సుప్రీంకోర్టు రద్దు చేసిందని గుర్తు చేశారు. అధికారులపై చర్యలు తీసుకోవాలని చెప్పినందుకే ఏకసభ్య కమిటీ అని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సీబీఐ రిపోర్టు తోపాటు ఫోరెన్సిక్ ఆధారాలను ప్రజలకు వివరిస్తున్నామని చెప్పారు.2020 జనవరి, ఫిబ్రవరిలో టెండర్ల నిబంధనలు మార్చారని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. నాణ్యతా ప్రమాణాలకు సైతం వారు తిలోదకాలిచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022 మేలో భోలేబాబా సంస్థపై ఫిర్యాదు, విచారణకు ఆదేశించారన్నారు. 2022 ఆగస్టులో బీటా సిటోస్టిరాల్‌తో రసాయనాలు కలిశాయని నివేదిక వచ్చిందని చెప్పారు. జఖీ=× ల్యాబ్ రిపోర్ట్ వస్తే.. దానిని సైతం తొక్కిపెట్టారన్నారు. 2024 జులై 23న ఎన్‌డీడీబీ రిపోర్ట్ వచ్చిందని.. అందులోని అంశాలనే భగవంతుడు తనతో చెప్పించాడని సీఎం చంద్రబాబు తెలిపారు.జంతు కొవ్వు కలిసిందని తాను సొంతంగా చెప్పలేదని స్పష్టం చేశారు. రోజుకు 4 లక్షల లీటర్ల పాలు కొనుగోలు చేయాలన్న నిబంధనను సైతం తొలగించారన్నారు. 2019 ఆగస్టులో టెండర్ నిబంధనల్లో సడలింపు చేశారని చెప్పారు. టర్నోవర్, పాల సేకరణ సామర్థ్యాన్ని కూడా తగ్గించారని పేర్కొన్నారు. 2020 జనవరిలో శ్రీ వైష్ణవి ప్లాంట్‌ను తనిఖీ చేసి.. ఉత్పత్తి సామర్థ్యం లేకపోయినా నెయ్యి సరఫరాకు అనుమతి ఇచ్చారన్నారు. కేజీకి రూ.329 చొప్పున భోలేబాబాకు నెయ్యి సరఫరా ఆర్డర్ ఇచ్చారని పేర్కొన్నారు. 2022 జూన్‌లో ఫతేపూర్‌లోని భోలేబాబా ప్లాంట్ తనిఖీ చేసి.. డబ్బులు ఇవ్వలేదని ఆ సంస్థపై అనర్హత వేటు వేశారని సీఎం చంద్రబాబు చెప్పారు. ఒక పథకం ప్రకారం తిరుమల పవిత్రతను దెబ్బ తీసేందుకు కుట్ర చేశారంటూ వైసీపీ నేతలపై సీఎం చంద్రబాబు మండిపడ్డారు.తిరుమలకు ఏ మతస్థులైనా రావొచ్చునని.. అన్యమతస్థులు శ్రీవారి దర్శనానికి వస్తే డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉందన్నారు. అధికారంలో ఉన్నామని నిబంధనలు పూర్తిగా ఉల్లంఘించారని చెప్పారు. టెండర్ నిబంధనలను పూర్తిగా గాలికొదిలేశారన్నారు. నాటి టీటీడీ బోర్డు ఛైర్మన్ పీఏ చిన్నఅప్పన్న లంచం తీసుకుని దొరికిపోయారని చెప్పారు. ఇవన్నీ నాటి టీటీడీ ఛైర్మన్, బోర్డుకు తెలిసే జరిగాయని తెలిపారు. నాడు లడ్డూలో నాణ్యత తగ్గిపోయిందని చాలా ఆరోపణలు వచ్చాయని గర్తు చేశారు. కల్తీ నెయ్యి తయారీకి ముఠాగా ఏర్పడ్డారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు.నాటి టీటీడీ ఛైర్మన్ పీఏ చిన్నప్పన్న రూ.4.5 కోట్ల లంచం తీసుకున్నారన్నారు. నకిలీ సర్టిఫికెట్లతో టెండర్లు దక్కించుకుని రసాయనాల నెయ్యి సరఫరా చేశారని తెలిపారు.తయారీకి వివిధ రకాల రసాయనాలు వినియోగించినట్లు దర్యాప్తులో తేలిందని సీఎం చంద్రబాబు తెలిపారు.

## జగన్ ఎందుకు వెనకేసుకొస్తున్నారు.. మీకూ భాగస్వామ్యముందా



**అమరావతి, ఫిబ్రవరి 24:** ఏపీ అసెంబ్లీలో తిరుమల లడ్డూ ప్రసాదం తయారీకి వినియోగించిన కల్తీ నెయ్యిపై లఘు చర్చ కొనసాగుతోంది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్( సభలో మాట్లాడుతూ.. శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో నెయ్యి ఉపయోగించలేదని ఇప్పటికే తేలిపోయిందన్నారు. నెయ్యిలో రసాయనాలు కలవలేదని వైసీపీ అబద్ధాలు చెబుతోందని.. అందుకే తాము వివరణ ఇవ్వాల్సి వచ్చిందని పవన్ తెలిపారు. కల్తీ నెయ్యి తయారీలోనూ సృజనాత్మకత చూపించారని.. నెయ్యి కావాలంటే పాల నుంచే కాదు రసాయనాల నుంచీ తయారు చేయొచ్చని నిరూపించారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వాధినేత తప్పు చేశారని తానెక్కడా చెప్పలేదని.. అప్పటి టీటీడీ పాలకమండలి తన బాధ్యత నిర్వహణలో విఫలమైందని విమర్శించారు.తాము ఏ ఒక్కరిపైనా ఆరోపణలు చేయడం లేదని.. జగన్ నియమించిన బోర్డు హయాంలోనే తప్పు జరిగిందని డిప్యూటీ సీఎం అన్నారు. నాటి టీటీడీ బోర్డు సభ్యులను మాజీ సీఎం జగన్ ఎందుకు వెనకేసుకొస్తున్నారని ప్రశ్నించారు. 'దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవచ్చని జగన్ చెబితే సరిపోయేది.. వెనకేసుకొస్తున్నారంటే మీకూ భాగస్వామ్యం ఉన్నట్టే కదా?' అని అనుమానం వ్యక్తం చేశారు పవన్. అసలు నెయ్యిలో రసాయనాలు కలవలేదని వైసీపీ నేతలు చెప్పడమేంటని నిలదీశారు. ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు కుట్ర జరిగిందని సిట్ తేల్చిందని చెప్పారు. నచ్చినవారికి కాంట్రాక్టులు ఇచ్చుకునేందుకు నిబంధనలు సడలించారని పవన్ ఆరోపించారు.రూ.20 కోట్ల లడ్డూలు రసాయనాల నెయ్యితో తయారైనట్లు తేలిందని, రసాయనాలతో తయారైన లక్ష లడ్డూలను అయోధ్యకు పంపారని ఈ సందర్భంగా పవన్ తెలిపారు. కల్తీ నెయ్యి కేసులో దోషులెవరైనా శిక్ష పడాల్సిందేనని స్పష్టం చేశారాయన. ఆ నెయ్యిలో.. ఏ రసాయనాలు ఉన్నాయో శ్రీవారికే తెలియాలన్నారు డిప్యూటీ సీఎం. నెయ్యిలో జంతు సంబంధ రసాయనాలు ఉన్నాయని ఎన్‌డీడీబీ(ఎన్‌డీడీబీ) రిపోర్టు ఇచ్చిందని.. అది అసలు నెయ్యే కాదని సీబీఐ సిట్ రిపోర్ట్ ఇచ్చిందని తెలిపారు. ఇది స్వామివారికి కాకుండా ఇతర ఏ మతానికి జరిగినా దేశం గగ్గోలు పెట్టేదని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## ఎవరైనా సరే ఆడబిడ్డల జోలికి వస్తే సహించే ప్రసక్తే లేదు



**అమరావతి, ఫిబ్రవరి 24:** కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక మహిళలపై నేరాలు 4.4 శాతం తగ్గాయని, ఎవరైనా సరే ఆడబిడ్డల జోలికి వస్తే సహించే ప్రసక్తే లేదని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలపై శాసన మండలిలో చర్చ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడారు. సీఎం చంద్రబాబు తీసుకున్న చర్యల వల్లే 20 నెలల్లో రాష్ట్రంలో నేరాలు 6.6 శాతం తగ్గాయని, పోక్సో కేసులు 8 శాతం, మహిళలపై హత్యలు 45శాతం, సామూహిక అత్యాచారాలు 64 శాతం తగ్గాయని తెలిపారు గత ప్రభుత్వ హయాంలో శాంతి భద్రతలు లేవు కాబట్టే పెట్టుబడులు, పరిశ్రమలు వెనక్కి వెళ్లిపోయాయని, బయటకు వచ్చిన మహిళ తిరిగి ఇంటికి వెళ్తుందో లేదో తెలియని దుస్థితి ఉండేదని అనిత విమర్శించారు. గత ప్రభుత్వం ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఇవ్వకపోవడం వల్ల రూ. 180 కోట్ల కేంద్ర నిధులు కోల్పోయామని, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇటీవల టీడీపీ ఎమ్మెల్యే ఇంట్లో దొంగతనం కేసులో వైసీపీ గ్రామ సర్పంచ్ అరెస్టయ్యారని అన్నారు .ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను ప్రస్తుత ప్రభుత్వం రాజకీయాల కోసం వాడకోవడం లేదని, అందువల్లే రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు 25 శాతం తగ్గాయని అనిత పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ నివారణకు ప్రత్యేక కార్య క్రమం అమలు చేస్తున్నామని, ఇప్పటివరకు 96,940 కేజీల గంజాయి సీజ్ చేశామని తెలిపారు. అమరావతిలో ఫోరెన్సిక్ ల్యాబోలేటరీ భవన నిర్మాణాన్ని జగన్ ఆపేశారని, తాము ఫోరెన్సిక్ విభాగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు .'రప్పా.. రప్పా.. నరుకుతాం' అని శాంతి భద్రతలకు భంగం కలిగిస్తూ రెచ్చగొట్టేలా మాట్లాడితే కేసు ఫైల్ చేశామని, వైసీపీ కార్యకర్తలు అసభ్యంగా మాట్లాడితే దాన్ని జగన్ సమర్థించడం దారుణమని అన్నారు. గీత దాటి రెచ్చ గొడుతూ మాట్లాడినా చూస్తూ ఊరుకునేందుకు ఇక్కడ సీఎంగా ఉన్నది జగన్ కాదని, చంద్రబాబు అని అనిత పేర్కొన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ నేతలు చేసిన ఆరాచకాల ఫలితంగానే వారు 151 నుంచి 11 సీట్లకు దిగజారారని విమర్శించారు.

## రాజమహేంద్రవరం కల్తీ పాల మరణాలు.. రెండు రోజుల ముందే, జనసేన పార్టీ నేత బొలిశెట్టి ఆసక్తికర ట్వీట్



**రాజమండ్రి :** రాజమహేంద్రవరంలో కల్తీ పాల ఘటన అలజడి సృష్టిస్తోంది. కల్తీ పాలు తాగి ఇప్పటికే ఐదుగురు మృతి చెందారు. మరికొ ఒదరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘటను సీరియస్‌గా తీసుకుంది. వైద్య బృందాలను పంపించి బాధితులందరికీ తక్షణం వైద్య సహాయం అందించాలని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. రాజమండ్రి పరిధిలోని లాలాచెరువు, దివాన్ చెరువు ప్రాంతాల్లోని పలు కాలనీలకు ఈ కల్తీ పాలు సరఫరా అయినట్లు తెలుస్తోంది. కోరుకొండ మండలం నరసాపురం గ్రామానికి చెందిన గణేష్ అనే వ్యక్తి ఈ కుటుంబాలకు రోజూ పాలు సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. మొత్తం 150 కుటుంబాలకు ఇతడు పాలు సరఫరా చేస్తున్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. అతడిని అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు.ఈ ఘటనపై జనసేన పార్టీ నేత బొలిశెట్టి సత్యనారాయణ ఆసక్తికర ట్వీట్ చేశారు. పత్రికల్లో వచ్చిన వార్తల్ని ప్రస్తావిస్తూ.. 'రాజమండ్రి మరణాలకు అసలు కారణం పాలా లేక నీళ్ళా.. నిజానిజాలు నిష్పక్షపాతంగా తేలాల్సిన అవసరం ఉంది. రాజమండ్రిలో కల్తీ వల్ల ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వ నిర్ణయం అభినందనీయం. కానీ, కనీసం పరీక్షా నివేదికలు కూడా రాకముందే అవి కేవలం పాల వల్ల జరిగిన మరణాలని నిర్ధారించి ముగింపు పలకడం సరికాదు. రాజమండ్రి మాత్రమే కాదు, రాష్ట్రమంతటా సంభవిస్తున్న అనేక మరణాలకు అసలు కారణం జల, వాయు, భూగర్భ కాలుష్యం! దీనిపై పర్యావరణ శాఖ మంత్రి గారు ప్రత్యేక దృష్టి సారించాలి ప్రతి చోటా ప్రజలను భాగస్వామ్యం చేయాలి. కేవలం రివ్యూలతోనో లేదా అసెంబ్లీలో మాట్లాడితేనో సమస్య సద్దుమణగదు .. కాలుష్య నియంత్రణ మండలి క్షేత్ర స్థాయిలో తన బాధ్యతను నిర్వర్తించేలా చేయాలి. వారి పనితీరు మరియు తీసుకునే కఠిన చర్యలు ప్రజలకు ప్రత్యక్షంగా కనబడాలి' అనారు.'4 ఏళ్ల క్రితమే నేను, వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా డాక్టర్ రాజేంద్ర సింగ్ గారితో కలిసి చావుకు భయపడకుండా ఏపీ పేపర్ మిల్స్, రాజమండ్రి మున్సిపాలిటీ వ్యర్థాలు, ఆంధ్రా షుగర్స్ విడు దల చేస్తున్న కాలుష్యం గోదావరిని ఎలా విషతుల్యం చేస్తున్నాయో చూసి వాటిని వివరిస్తూ ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశాం.

## పీవీ సునీల్‌కుమార్ రిటైర్మెంట్ వరకు సస్పెన్షన్‌లోనే.



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్‌కుమార్ సస్పెన్షన్‌ను ప్రభుత్వం మరోసారి పొడిగించింది. ఈ నెల 24తో ఆయన సస్పెన్షన్ గడువు ముగియనుండటంతో.. ఈ నెల 18న రివ్యూ కమిటీ భేటీ అయ్యింది. ఈ మేరకు అందుకు అనుగుణంగా మరోసారి ఆ గడువును పొడిగించారు.. సీఎస్ విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. పీవీ సునీల్ కుమార్‌పై క్రిమినల్ ప్రొసీడింగ్స్ నమోదయ్యాయి.. అవి తొలగేంతవరకు లేని పక్షంలో జూన్ 30న పదవీవిరమణ చేసే వరకూ.. ఈ రెండింటిలో ఏది ముందైతే అప్పటి వరకు సస్పెన్షన్ కొనసాగుతుందని ప్రభుత్వం తెలిపింది. ఒకవేళ సునీల్‌కుమార్‌పై సస్పెన్షన్ తొలగిస్తే.. ఆయనపై ఉన్న కేసులో విచారణను ప్రభావితం చేసే అవకా శం ఉందని వెల్లడిం చింది. ఈ కేసుకు సంబ ంధించిన ఆధారాలు, సాక్ష్యాలు తారుమారు చేసే ప్రమాదం ఉందని ఈ నిర్ణయం తీసుకున్నారట.ఏపీ ప్రభుత్వం 2025 మార్చి 2న పీవీ సునీల్‌కుమార్‌ను మొదటిసారి సస్పెండ్ చేసింది. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి తీసుకోకుండా విదేశాలకు వెళ్లారన్న అభియోగాలు ఉన్నాయి.. అందుకే నిబంధనలకు విరుద్ధంగా వెళ్లినందుకు సస్పెండ్ చేయగా.. అది కొనసాగుతోంది. 2025 ఆగస్టు 28 వరకూ..ఈ ఏడాది ఫిబ్రవరి 24 వరకూ మరోసారి సస్పెన్షన్ పొడిగించారు. అలాగే అగ్రిగోల్డ్ నిధుల దుర్వినియోగం, రఘురామకృష్ణరాజును కస్టడీలో హింసించిన కేసుల్లో సునీల్ కుమార్‌పై విచారణ జరుగుతున్న సంగతి తెలిసిందే. అలాగే సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వం తీసుకున్న క్రమశిక్షణ చర్యలపై వ్యాఖ్యలు చేసిన అంశంపై నివేదిక ఇంకా సమర్పించలేదు.

Edited, Printed, Published and Owend by kanukula ananthareddy , Printed at anusha prienters , Hyderabad-500001.
Published at h.no : 10-74 ,Sircilla - 505103, Telangana. Editor : kanukula ananthareddy, (TS 24 0026809) e-mail : netiprabhatadarshini@gmail.com. Cell : 94932 72754